నోట్స్

# యూనిట్ – 6 : ఉపాధ్యాయుడు మరియు పాఠశాల

**నిర్మాణం**


6.0 పరిచయం

6.1 అభ్యాసనా లక్ష్యాలు

6.2 మారుతున్న పాఠశాల పరిస్థితులు, ఉపాధ్యాయుని ముందున్న సవాళ్ళు

6.2.1 పాఠశాల వ్యవస్థలో మార్పులు

6.2.2 ఉపాధ్యాయుని ముందున్న సవాళ్ళు

6.3 పాఠశాల వ్యవస్థ, అభివృద్ధికి సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాలు

6.4 బోధన ఒక వృత్తి

6.5 విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుని పాత్ర

6.5.1 ఉపాధ్యాయుని బహువిధపాత్ర

6.5.2 సర్వశిక్ష అభియాన్‌లో పేర్కొన విధంగా పాత్ర

6.6 ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధి

6.6.1 జాతీయ స్థాయిలో వివిధ ప్రయత్నాలు

6.6.2 ఉపాధ్యాయులు, సమాజం పరస్పర అభివృద్ధి

6.6.2.1 సమాజం ఒక వనరు

6.6.2.2 ఉపాధ్యాయులు, సమాజం పరస్పర అభివృద్ధి

6.7 సమాజంలో ఉపాధ్యాయుని నాయకత్వం

6.8 సారాంశం

6.9 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

6.10 సంప్రదింపు గ్రంథాలు

6.11 అభ్యసన కృత్యాలు


## 6.0 పరిచయం

ఇంతకు ముందు యూనిట్‌లో మీరు చారిత్రాత్మక చట్టం అయిన ఉచిత, నిర్బంధ విద్యకు బాలల హక్కుల చట్టం – 2009 (RTE Act) గురించి తెలుసుకున్నారు. పిల్లవాని సంపూర్ణ అభివృద్ధియే

విద్య యొక్క ఆశయం. పిల్లల పెరుగుదల, అభివృద్ధికి పాఠశాల పాఠ్య, సహపాఠ్య కృత్యాలను రూపొందించి అమలు చేస్తుంది. పాఠశాలలు పిల్లల అభ్యసన కోసం అన్ని రకాల అభ్యసన అనుభవాలను కల్పించేవేదికలు.

భారతదేశంలోని పాఠశాలలు పలురకాలుగా వర్గీకరించబడినాయి.

- విద్యాస్థాయిని బట్టి – ఎలిమెంటరీ, ద్వితీయ/ఉన్నత పాఠశాలలు
- ఆర్థిక పరంగా – ప్రభుత్వ, ప్రభుత్వ వెడ్, ప్రయివేటు పాఠశాలలు
- బోధనా భాషను బట్టి – ఇంగ్లీష్ మీడియం, లేద మాతృభాషాధారిత పాఠశాలలు

పాఠశాలల రకాలు ఏవైనప్పటికి విశాలమైన విద్యా ఆశయాల సాధనకు ఉపాధ్యాయులు నియుక్తులై ఒక జట్టుగా (team) పని చేస్తారు. పాఠశాల వ్యవస్థలో ఉపాధ్యాయుడు కీలక పాత్ర వహిస్తాడు. అందువల్ల విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిపై ఉపాధ్యాయుడు అత్యధిక ప్రభావాన్ని చూపుతాడు. అయితే దీనిని గురించి అన్ని విద్యాకమీషన్‌లు, కమిటీలు ప్రతిసారి విచారం వ్యక్తం చేశాయి (reit-erated) పాఠశాల పరిస్థితులకు అనగా తరగతిగదులు, అభ్యాసకుడు, బోధనాభ్యసన ప్రక్రియ, పరిజ్ఞానం వంటి అంశాలలో నిమగ్నం అవడానికి అనుగుణంగా ఉపాధ్యాయులను తయారుచేయాలి. వారి అవసరాలను తీర్చాలి. సమాజంలో జరిగే విశాలమైన సాంఘీక, ఆర్థిక, రాజకీయ మార్పులకు ఉపాధ్యాయుడు ప్రతిస్పందించాలి.

మీరు ఉపాధ్యాయుడుగా రూపొందడానికి మీలో తగిన ప్రేరణ కల్పించబడి ఉండవచ్చు. ఏ దేశంలోని విద్యా వ్యవస్థలోనైనా ఉపాధ్యాయుడు ప్రధానపాత్ర వహిస్తాడు. ఉపాధ్యాయ వృత్తిలో చేరబోతున్న మీరు దానిని గురించిన వివిధ అంశాలపై అవగాహన పొందవలసిన అవసరం ఉంది.

## 6.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ యూనిట్‌ను అధ్యాయం చేసిన తర్వాత మీరు

- పాఠశాల వ్యవస్థలో ఉపాధ్యాయుని పాత్రను వివరించగలరు.
- బోధన ఒక వృత్తిగా దాని లక్షణాలను చర్చించగలరు.
- ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధికి గల కార్యక్రమాలను పేర్కొనగలరు.
- పాఠశాల వ్యవస్థ, దాని అభివృద్ధిని SSA చేపట్టే కార్యక్రమాలను చర్చించగలరు.
- ఉపాధ్యాయులు, సమాజం మధ్యగల పరస్పర సంబంధాన్ని ఉదాహరణల ద్వారా పేర్కొనగలరు.



నోట్స్

## 6.2 మారుతున్న పాఠశాల పరిస్థితులు - ఉపాధ్యాయుని ముందున్నసవాళ్ళు



**పటం** Source:http://t1.gstatic.com/images?q=tbn:ANd9GcQ2G_9Oy6X7-zwiOUXyV FEOWDicsAlNcLQs CTkUJMBghocMzyal 2wcqA8yI

**కృత్యం - 1**

మీ తల్లి లేదా తండ్రి ఎప్పుడైనా వారి పాఠశాల అనుభవాలను మీకు చెప్పారా? అవును అయితే వారి అనుభవాలతో మీ అనుభవాలను పోల్చి చూడండి. లేదు అయితే వారి అనుభవాలను తెలుసుకోవడానికి ప్రయత్నించి వాటితో మీ అనుభవాలను పోల్చుకోండి. బోధనాభ్యసన వ్యూహాలు, మౌళిక వసతులు లేదా మొత్తం పాఠశాల పరిసరాలలో ఏమైనా భేదాలు గుర్తించారా? అవి ఏమిటో పేర్కొనండి.

గత కాలంలో ఉపాధ్యాయ కేంద్రిత బోధన విధానం, అతి క్రమశిక్షణ తరగతి గదులను గురించిన కథలను వినే ఉంటారు. ఉపాధ్యాయుల భయంతో విద్యార్థులు ఎలాంటి ప్రశ్నలు అడగడానికి సాహసించలేకపోయారు. అవగాహనకంటె కంఠస్థతకు ప్రాధాన్యత ఇవ్వబడింది. తరగతి గదులన్ని ఉపాధ్యాయ కేంద్రితాలు. మీ రోజులలో తరగతులు తక్కువ ఉపాధ్యాయ కేంద్రితంగాను, కొంత ప్రజాస్వామ్య యుతంగా ఉండేవి. ప్రశ్నలు అడిగేందుకు మిమ్మల్ని అనుమతించి ఉంటారు. సహపాఠ్య కార్యకలాపాల ప్రణాళికలో మీరు భాగస్వామ్యులై ఉండి ఉంటారు.

### 6.2.1 పాఠశాల వ్యవస్థలో మార్పులు

స్వాతంత్ర్యానంతరం పాఠశాల విద్యలో గుర్తించదగిన అభివృద్ధి చోటు చేసుకుంది. UEE ఆశయ సాధనకు దేశంలో జాతీయ విద్యా విధానం (NPE) ద్వారా చొరవ తీసుకొని ముందుకు సాగడంపై మీరు విని ఉంటారు. అందరికి విద్యను (EFA) అందించుటకు 1980, 1990 దశకాలలో ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం (OBB), శిక్షా కర్మి ప్రాజెక్టు (SKP), ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక విద్యా ప్రాజెక్టు (APPEP), బీహార్ విద్యా ప్రాజెక్టు (BEP), ఉత్తర ప్రదేశ్ బేసిక్ విద్యా ప్రాజెక్టు (UPBEP), మహిళా సమాఖ్య (MS), లోక్ జంబిష్ ప్రాజెక్టు (LJP) వంటి పథకాలు తీవ్రతరం చేశాయి. జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం (DPEP) 90వ దశకంలో దేశంలోని 12 రాష్ట్రాలలో గల 72 జిల్లాల్లో ప్రారంభింపబడి క్రమంగా అన్ని జిల్లాలకు దశల వారిగా విస్తరించబడింది. దీని ప్రధాన లక్ష్యం

దేశంలోని ప్రాథమిక విద్యలో విద్యార్థి కేంద్రిత విద్యా విధానాన్ని అనుసరించడం, దానిని అన్ని రకాల పిల్లలకు అందజేయడం. 2002 సం॥లో సర్వ శిక్ష అభియాన్ (SSA) ద్వారా దేశం మొత్తంగా సార్వత్రిక ఎలిమెంటరీ విద్య (UEE) సాధనకు ఉద్యమరీతిలో కార్యక్రమాలు అమలు పరుచబడినాయి. SSA ప్రధాన లక్ష్యాలు – సార్వత్రిక అందుబాటు, చదువుకొనసాగింపు, విద్యలో లింగపరమైన, సాంఘీకపరమైన అంతరాలను పూడ్చుట మరియు పిల్లల అభ్యసన స్థాయిల పెంపుదల. ఈ లక్ష్యాల సాధనకు SSA, పాఠశాలలకు, ఉపాధ్యాయులకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించింది. పాఠశాల విద్యలో ఇంతకు ముందు ఎన్నడులేనివిధంగా జరిగిన ఒక చారిత్రాత్మక సంఘటనను గుర్తుకు తెచ్చుకుంటారా? అవును మీ అంచనా (guess) సరైనదికావచ్చు. ఉచిత, నిర్బంధ విద్యకు బాలల హక్కుల చట్టం – 2009 దాని అమలు గురించి మీరు గత యూనిట్‌లో చదివి ఉన్నారు.

ఈ సదుపాయాలు ఎలిమెంటరీ స్థాయిలో 5 – 14 సం॥ల వయస్సుగల పిల్లల నమోదు 82% పెరిగింది కాని దురదృష్టవశాత్తు పాఠశాలల్లో విద్యార్థి కేంద్రిత బోధన అభ్యసన విధానాలు అమలు పరుచబడినప్పటికి 8వ తరగతి చేరక ముందే నమోదైన వారిలో 50% పిల్లలు డ్రాప్ అవుటోలుగా మారుతున్నారు. దానికి తోడు ప్రస్తుత పాఠశాల విధానం పిల్లలపై అధిక ఒత్తిడి భారాన్ని కలిగిస్తున్నాయి. దీనికి కారణం విద్యా ప్రణాళిక నిర్మాణం, వ్యక్తిగత, సాంఘిక పరిసరాలు ఒక దాని కొకటి కలియక పోవడం, అలాగే ఉపాధ్యాయులు కూడా ఆనందదాయ అభ్యసనానికి మరియు విద్యార్థుల అవసరాలకు తగిన విధంగా అనుసంధానించడంలో సరైన విధంగా ప్రతి స్పందించడంలేదు. తాము ఊహించుకున్న విధానాన్నే పాటిస్తున్నారు. SSA ద్వారా పాఠశాల వ్యవస్థ సమీప పరిసరాలకు గరిష్టంగా విస్తరించినప్పటికి నాణ్యత అంశంపై ఇంకా శ్రమించ వలసిన అవసరం ఉంది. మీ పరిసర ప్రాంతాలలో పుట్టగొడుగుల్లా గుర్తింపులేని ప్రయివేటు పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని మీ దృష్టికి వచ్చినాయా? ఈ పాఠశాలలు ఆంగ్లమాధ్యమం పేరిట భావోద్వేగ రూపంలో తల్లిదండ్రులను మభ్య పెడుతున్నాయి. ఆకర్షణీయ ప్రకటనలు, ప్యాకేజిలతో తక్కువ ప్రామాణికం గల విద్యను అందిస్తూ వ్యవస్థను నష్టపరుస్తున్నాయి.

ఒక ఉపాధ్యాయుడిగా మీ పాఠశాలలో ఇదొక సవాలుగా అనుభవాలు చెందుతున్నారా? పాఠశాలల్లో మీరు ఎదుర్కొనే సవాళ్ళ జాబితాను తయారుచేయండి.

### 6.2.2 ఉపాధ్యాయుని ముందున్న సవాళ్ళు

సార్వత్రిక ఎలిమెంటరీ విద్య పాఠశాల ఉపాధ్యాయులకు సవాళ్ళు విసరడం కొనసాగుతూనే ఉంది. సార్వత్రిక నమోదు, సార్వత్రిక చదువుకొనసాగింపు సమస్యలకు పరిష్కారాలను ఇంకా చేరుకోవలసి ఉంది. ఎలిమెంటరీ స్థాయిలో నాణ్యత సమస్యను కూడ పరిష్కరించ వలసి ఉంది. ఉపాధ్యాయుడు బోధనా సామర్థ్యాల సాధనతో హామీ స్థానిక సమాజంతో సత్సంబంధాలు కలిగి ఉండి పరిసర ప్రాంతాలలోని పిల్లలందరు క్రమంగా పాఠశాలకు వచ్చునట్లు చొరవ చూపాలి. SSA, విద్యాహక్కు చట్టం మొత్తం మీద పాఠశాల సక్రమ నిర్వహణ బాధ్యత ఉపాధ్యాయుడి దేనని పేర్కొన్నాయి. ఇచ్చిన

నోట్స్

నిర్దిష్టసమయంలో విద్యాప్రణాళికను పూర్తిచేయాలి. అలాగే ఒకేసారి పరీక్షకు బదులుగా నిరంతర సమగ్రమూల్యాంకనం చేయాలి. పాఠశాల నిర్వహణకమిటీల (SMCs) సభ్యులు, ఇతర స్థానిక సమాజ ప్రముఖుల పట్ల దగ్గరి సంబంధాలు కలిగి ఉండాలి. తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి వారి సమక్షంలో వారి పిల్లల ప్రగతిని సమీక్షించాలి. పిల్లల పెరుగుదల, అభివృద్ధిలో వారు భాగస్వాములగునట్లు చూడాలి. గత కాలంకంటె భిన్నంగా ప్రస్తుతం ఉపాధ్యాయుడు ఒక సమగ్రపాత్ర నిర్వహించాలి. విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వం ప్రత్యేకించి పిల్లల శక్తి సామర్థ్యాలు, ప్రతిభలను గుర్తించి పెంపందించడంపై విద్యాహక్కుచట్టం ప్రత్యేక దృష్టి పెట్టింది. అభ్యసన కృత్యాలు విద్యార్థి కేంద్రీకృతంగా ఉండి జ్ఞానాన్వేషణ, శోధించడం (discovery) పై దృష్టి సారించేవిగా ఉండాలి. రవీంద్రనాథ్‌ఠాగూర్ "ఎక్కడ మేధస్సు భయరహితంగా ఉంటుందో" (where the mind is without fear) అని పేర్కొన్న సత్యం పాఠశాలకు వర్తిస్తుంది. విద్యార్థులు స్వేచ్ఛగా తమ ఆలోచనలను వ్యక్తం చేయడానికి వారిని భయాందోళనాలు, ఒత్తిడులకులోను కాకుండా చూడవలసిన అవసరం ఉంది. వీలైనంతవరకు మాతృభాషలో బోధించాలి.

ఈ రంగాలు వివిధ దశలలో వృత్తి పర్వక, వృత్యంతర శిక్షణల ద్వారా ఉపాధ్యాయ వృత్తి అభివృద్ధికి దోహదపడుతాయని ఖచ్చితంగా మీరు అంగీకరించగలరు. జాతీయ విద్యాప్రణాళికా చట్రం - 2005 బోధనాభ్యసనలో నిర్మాణాత్మక వాదం గురించి ప్రస్తావించింది. విద్యార్థి జ్ఞానాన్ని నిర్మించుకోవడంలో పిల్లల అభ్యసనకు ఉపాధ్యాయుడు జ్ఞాన నిర్మాణంలో సహ-నిర్మాతగా వ్యవహరిస్తాడు. ఉపాధ్యాయుడు సౌకర్యకర్తగా, జ్ఞాన సృష్టికర్తగా పాటుపడాలి. ఒక వృత్తిదారునిగా ఆలోచించాలి. ఉపాధ్యాయులు సున్నితత్వం కలిగి పిల్లలు గృహం, సాంఘిక, సాంస్కృతిక పరిసరాలతో అనుసంధానం చేస్తూ నేర్చుకునేటట్లు పిల్లలు కనుగొనడం ద్వారా అభ్యసిస్తూ అభివృద్ధి చెందడానికి తగిన అవకాశాలను కల్పించడానికి ఉపాధ్యాయుడు తగిన సామర్థ్యం కలిగి ఉండాలి.

ఈలాంటి పాత్రలు నిర్వహించాలంటే ఉపాధ్యాయులు ఒకవైపు విద్యా ప్రణాళిక, విషయ పరిజ్ఞానం, బోధనామెళకువలపై, మరొకవైపు పాఠశాల వ్యవస్థీకరణ, నిర్వహణపై సరైన అవగాహన కలిగి ఉండాలి. విద్య అంటే సమాచారాన్ని మార్పిడి చేసే యాంత్రిక ప్రక్రియకాదు. ఉపాధ్యాయులు సమాచార మార్పిడి వ్యాపకులు కారు. విద్యాప్రణాళికను విద్యార్థుల మనుస్సులలోకి స్థిరపరచడానికి ఒక కీలకమైన మధ్యవర్తిగా పనిచేయాలి అభ్యసన అనేది కేవలం తరగతిగది నాలుగు గోడల మధ్యకే పరిమితంకాదు. పుస్తకకేంద్రిత జ్ఞానానికే పరిమితం కాకుండా ఆజ్ఞానాన్ని పాఠశాల బయటగల నిజజీవితంలో జరిగే సన్నివేశాలకు అనుసంధానం చేయాలి.

సార్వత్రిక ఎలిమెంటరీ విద్య ఆశయ సాధనకు పాఠశాలలకు SSA కల్పిస్తున్న సదుపాయాలను తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

**ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చిన స్థలంలో రాయండి.**

ఈ కింది వాటికి 'సత్యం' లేదా, 'అసత్యం' తెలుపండి

1. ఉచిత, నిర్బంధ విద్యకోసం బాలల హక్కుల చట్టం 3 - 14 సం॥ల వయస్సుగల పిల్లందరికోసం

.................................................................................................

.................................................................................................

.................................................................................................

2. నిర్మాణాత్మక అభ్యసన విధానంలో, విద్యార్థులలో భావనల అభివృద్ధికి ఉపాధ్యాయుడు తగిన సౌకర్యాలు కల్పిస్తాడు.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

3. ఎలిమెంటరీ విద్యలో గుణాత్మకతను పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులపై కాకుండా కేవలం పాఠశాల నిర్వహణ కమిటీల (SMC)పైననే ఉంది.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 6.3 పాఠశాల వ్యవస్థ, అభివృద్ధికి సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాలు

**కృత్యం - 2**

మీ పాఠశాలలో గల సదుపాయాల జాబితాను రూపొందించి దానిని మీ పాఠశాల రోజులతో పోల్చిచూడండి.

మీరు తయారుచేసిన జాబితాలో ఇంటి నుండి పాఠశాలకు దూరం, తరగతి గదులు, ఇతర గదులు, రక్షిత త్రాగునీరు మొదలగునవి ఉండి ఉంటాయి. పాఠశాలలో అందుబాటు, గుణాత్మకత, సమానత్వం సాధనకు SSA అనేక సదుపాయాలు కల్పించిదనే కార్యక్రమాలను ప్రవేశపెట్టిందనే వాస్తవాన్ని మీరు గ్రహించి ఉండవచ్చు. వీటి గురించి గత యూనిట్‌లో అధ్యయనం చేసి ఉన్నారు. చక్కటి విద్య నందించుటకు, పిల్లలందరికి కనీస వసతులు కల్పించడానికి ప్రజలంతా కలిసి కట్టుగా

పనిచేస్తున్నారు. పాఠశాల వ్యవస్థ అభివృద్ధికి SSA ప్రవేశ పెట్టిన కార్యక్రమాలు ఈ కింద పేర్కొనబడినవి.

- ప్రతి నివాసప్రాంతం ఒక కి.మీ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల ఉండేటట్లు లేకుంటే నూతన ప్రాథమిక పాఠశాలను స్థాపించాలి. ఒక వేళ గత రెండు సం॥ల నుండి విజయవంతంగా నడుస్తున్న విద్యా హామీ పథకం (EGS) కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలుగా ఉన్నతీకరించాలి. రాష్ట్రాలు అందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

- ప్రతి రెండు ప్రాథమిక పాఠశాలలకు ఒక ఉన్నత ప్రాథమిక పాఠశాల ఉండాలి.

- ప్రతి ప్రాథమిక పాఠశాల కనీసం రెండు తరగతిగదులు, వరండా, ఇద్దరు ఉపాధ్యాయులను కల్గి ఉండాలి. వీలైనంత వరకు ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయునికి ఒక గది ఉండాలి. ఉన్నత ప్రాథమిక పాఠశాల/సెక్షన్‌లకు ఒక ప్రధానోపాధ్యాయునిగది ఉండాలి.

- ఏ స్థాయిలోని విద్యకైనా ఇప్పటికి బోధనాభ్యసన కోసం పాఠ్యపుస్తకాలు వెన్నెముకగా నిలుస్తున్నాయి. రూ॥లు 150/–లకు మించకుండా ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బాలికలు/SC/ST పిల్లలందరికి పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలి.

- ప్రాథమిక స్థాయిలో గల పిల్లలు మూర్త ప్రచాలక జ్ఞానాత్మక అభివృద్ధి దశలో ఉంటారు. కావున ఈ స్థాయిలో భావనల అభివృద్ధికి బోధనాభ్యసన సామాగ్రిని తప్పకుండా ఉపయోగించాలి. దీనికోసం బోధనాభ్యసన పరికరాల (TLE) సమకూర్చుకొనుటకు సదుపాయం కల్పించబడింది.

- స్థానిక పరిస్థితులు, అవసరాన్ని బట్టి (TLE)ను సేకరించాలి. ఇందుకోసం SSA ద్వారా ప్రతిపాఠశాలకు రూ. 10,000/– ఆర్థిక సహాయం అందించబడుతుంది. పాఠశాల – గ్రామస్థాయిలో VEC/SMC లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి నిర్ణయించి చక్కని ఉపకరణాలను సేకరించాలి. ఆ ప్రాంతంలో విద్య, పాఠశాల అభివృద్ధికి ప్రతిదశలో ఉపాధ్యాయులు, స్థానిక సమాజం కలిసికట్టుగా ఐక్యతతో పనిచేయాలి. ప్రతి ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యా అవసరాల కోసం రూ.లు 50,000/– చొ॥న అవకాశం కలదు. ఇక్కడ కూడ స్థానిక పాఠశాల అవసరాలకు అనుగుణంగా ఉపకరణాల సమీకరణకు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యనిర్వహణ కమిటీలు మూకుమ్మడి (collective) నిర్ణయాలు తీసుకోవాలి. దూరప్రాంతం లేదా పట్టణాల నుండి కొనాలని పాఠశాల కమిటీ నిర్ణయిస్తే జిల్లాస్థాయి కమిటీ ద్వారా సేకరణకు సిఫారసు చేయాలి.

- పాఠశాల అనగా భవనం కూడ ఉంటుంది. సివిల్ పనులపై ఖర్చును నియంత్రించుటకు SSA నిధులలో 33%కే పరిమితిని విధించింది. ఈ నిధులు పాఠశాల వసతులు, BRC/CRC నిర్మాణానికి వినియోగిస్తారు. క్లస్టర్ వనరుల కేంద్రాలు CRC ఉండే పాఠశాలలో అదనపు తరగతి నిర్మాణానికి అవకాశం కలదు. ఆఫీసు భవనాల నిర్మాణం రిపేర్లకు ఎలాంటి నిధులు కేటాయించబడలేదు. చక్కటి వనరుల ప్రణాళిక కోసం జిల్లా స్థాయిలో నిపుణులతో

నోట్స్

మౌలిక వసతులు ప్రణాళికలను తయారుచేయించాలి.

- పాఠశాల భవన నిర్మాణం, రిపేర్లకు గల నిధులను దుర్వినియోగపరుచకుండా సమాజభాగస్వామ్యం ద్వారానే ఖర్చు చేయాలన్నది SMC/VEC ద్వారా జరగాలి. SSA రిపేర్లకోసం ప్రతి సం॥ రూ. 5000/- లకు మించకుండా ఖర్చుచేయుటకు గరిష్ట పరిమితి విధించింది. ఇందుకు పాఠశాల కమిటీ ద్వారా ప్రతివాదనలు పంపాలి.
- ఉపకరణాల రిపేరుకోసం ప్రతి పాఠశాలకు/ఉపాధ్యాయులకు రికరింగ్ గ్రాంటును వినియోగించుకొనుటకు అవకాశం కలదు. రూ. 2000/- ప్రతి సం॥ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలకు అందజేయబడుతుంది. దీనిని VEC/SMCల ద్వారానే పారదర్శకంగా ఖర్చుచేయాలి అదే విధంగా ప్రతి విద్యా సంవత్సరం టీచరు గ్రాంటు రూ. 500/- పారదర్శకంగా వినియోగించాలి.
- ప్రత్యేక అవసరాలుగల పిల్లలపట్ల SSA ప్రత్యేక శ్రద్ధ వహించింది. ప్రతి పిల్లవానికి (CWSN) రూ.లు 1200/- చొప్పున ఆ పిల్లలను సాధారణ పాఠశాలలో సమ్మిళితం చేయడానికి నిధులను కేటాయిస్తుంది. ఇతర జిల్లాస్థాయి వనరుల సంస్థలు ప్రత్యేక అవసరాలుగల పిల్లల విద్యకోసం భాగస్వాములను చేయుటకు ప్రోత్సహించాలి.

జాతీయ జ్ఞాన కమీషన్ (NKC) పాఠశాల వ్యవస్థలో ఉపాధ్యాయులు అత్యంత ప్రధానమైన అంశానికి (important element) చెందిన వారని గమనించింది. దేశంలో వివిధ విద్యాస్థాయిలలో అర్హతలుగల, ప్రేరణ పొందిన ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. సమాజంలో సాంఘీక, ఆర్థిక, రాజకీయ మార్పులను తేవడానికి సువిశాల పాఠశాల విద్యావ్యవస్థలో ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు.

ఉపాధ్యాయులు వారి వృత్తి అభివృద్ధి గురించే మాట్లాడే ముందు ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రత్యేక లక్షణాలను తెలుసుకుందాం.

## 6.4 బోధన ఒక వృత్తి

భారతదేశంతో సహ ప్రపంచంలోని అన్ని దేశాలు ఉపాధ్యాయ వృత్తి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి. ఉపాధ్యాయ వృత్తి అభివృద్ధిని గురించి పూర్తిగా తెలుసుకునే ముందు వృత్తి అంటే ఏమిటో తెలుసుకుందాం. ప్రత్యేక నైపుణ్యాలు కల్గిన ఒక సాంప్రదాయపని పద్ధతి (occupation) ద్వారా ఇతరులకు సేవలు అందించేదే వృత్తి. ఈ సేవకు వేతనం/గౌరవవేతనానికి సంబంధలేదు. ఇదొక మానవసేవ. అందుకే ఇది గౌరవప్రద వృత్తి (noble profession)గా గుర్తింపు పొందింది. దీని ద్వారా వ్యక్తిగతంగా, స్వతంత్రంగా లేదా సంస్థ ద్వారా జట్టుగాగాని సేవలు అందించవచ్చు. ఉపాధ్యాయ వృత్తి లక్షణాలు కొన్ని ఈ కింది విధంగా ఉన్నాయి.

ఎ) బోధన అంటే కేవలం విషయాంశాలను అవగాహన లేకుండా కలిగించడంకాదు. దీనికి

ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాలు అవసరం. విద్యార్థులు ప్రభావవంతమైన అభ్యాసనానికి బోధన చక్కని ప్రణాళిక, నిర్వహణతో కూడినది. బోధన అంటే చాలా సులభమైనదనే గ్రాహ్యశక్తి సామాన్యమైనప్పటికి చక్కటి బోధన శాస్త్రీయ ప్రక్రియలో అనగా – విశ్లేషణ, సంశ్లేషణ మొదలగువాటితో కూడుకొని ఉంటుంది.

బి) వృత్తి విజయవంతం కావడానికి వృత్తి నియమావళి ఉంది. బోధన ఒక శ్రేష్ఠమైన వృత్తి కనుక ఇది నిస్వార్థసేవ, విలువల వ్యవస్థతో సమైక్యపరచబడి ఉంది.

సి) వృత్తిలోకి ప్రవేశించే ముందు దీర్ఘకాలిక శిక్షణ, తర్వాత ఎప్పటికప్పుడు జ్ఞానాన్ని, నైపుణ్యాలను మెరుగుపరుచుకొనుటకు స్వల్పకాలిక వృత్యంతర శిక్షణ ఇవ్వబడుతుంది. పాఠశాలలో బోధన అనేది వృత్తి పూర్వక, వృత్యంతర శిక్షణతో కూడుకొని ఉంటుంది.

డి) వృత్తి అనేది సభ్యులతో ఒక ప్రత్యేక గ్రూపు, ఆ గ్రూపు ఆసక్తులు/లక్ష్యాలు సాధనకు కృషిచేస్తుంది.

ఇ) వృత్తి ఒక సాంఘీక సేవ. ఇది ఉచితం కానప్పటికి, సాంఘీక ప్రగతి, అభివృద్ధి, ఆశయ సాధనకోసం కృషిచేస్తుంది.

ఎస్) వృత్తి తన స్వంత వృత్తి వ్యవస్థాపనను కల్గిఉంటుంది.

జి) ఇతరములలోలాగే బోధన కూడ క్రమానుగత జ్ఞానం ఉంటుంది. ఈ జ్ఞానం అన్ని రంగాల నుండి ఉత్పన్నమౌతుంది. బోధనా పరిజ్ఞానం సాంఘీక, మానసిక, చారిత్రక, రాజకీయ, ఆర్థిక రంగాల నుండి ఉత్పన్నమైనది. వీటితోపాటు బోధనావృత్తిని ప్రభావితం చేసే తాత్విక, మత సంబంధ ఆధ్యాత్మిక పరమైన అంశాలు ఎక్కువగా ఉంటాయి.

ఏ వృత్తి అయినా సజీవంగా ఉండాలంటే అది ఎప్పటికప్పుడు వృద్ధి చెందుతూ ఉండాలి. ఈ సత్యం బోధనకు కూడ వర్తిస్తుంది. పరిశోధనా కృత్యం ద్వారా సృష్టించబడిన నూతన జ్ఞానం వల్ల బోధన వృత్తిలో పెరుగుదల కనిపిస్తుంది. బోధనలో పరిశోధన ఒక క్రియాశీలక రంగం. ఒక వ్యక్తి బోధనా వృత్తిలో చేరాలంటే ముందుగా ప్రవేశ శిక్షణ పొందాలి. దానినే వృత్తి పూర్వక శిక్షణ (pre-service training) అంటారు. అలాగే వృత్తిలో చేరిన తర్వాత బోధనా రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకునే మార్పులను, అదునాతన అభివృద్ధిని తెలుసుకోవడానికి నిర్వహించే శిక్షణను వృత్యంతర శిక్షణ (in serviec training) అంటారు. సమాజంలో వృత్యంతర వృత్తి అభివృద్ధి గురించి తెలుసుకునే ముందు విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్ర గురించి అన్వేషిద్దాం.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 2**

ఈ కింది ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చిన స్థలంలో రాయండి.

ఈ కింది వాటిలో బోధనా వృత్తికి చెందిన/చెందని లక్షణాలు ఏవి? అవును అయితే 'Y' అని, లేదు అయితే 'N' అని సూచించండి.

నోట్స్

1. బోధన ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాలతో కూడి ఉంటుంది. .............
2. పరిశోధన కృత్యాలు అంత ముఖ్యం కాదు. .......................
3. బోధన శాస్త్రీయ ప్రక్రియలతో కూడుకొని ఉంటుంది .............
4. బోధనా వృత్తిలో విలువలు ఒక సమైక్యభాగం .......................
5. దీనిని వ్యక్తిగతంగా, స్వతంత్రంగా నిర్వహించలేము ..............

## 6.5 విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుని పాత్ర

భారతీయ విద్యాకమీషన్ 1964 – 66 "భారతదేశ భవిష్యత్తు ఇప్పుడు తరగతి గదులలో రూపొందుతుంది" అని వ్యక్తీకరించింది. అదే తరహాలో జాతీయ విద్యా విధానం – 1986 "ఉపాధ్యాయుని హోదా ఆ సమాజం యొక్క సాంఘీక, సాంస్కృతిక కట్టుబాట్లపై ప్రతిబింబిస్తుంది. అంతే ఉపాధ్యాయుని స్థాయికి మించి ఏ ప్రజలు ఉండరు." అని నొక్కిచెప్పింది. ఈ ప్రవచనాలు మానవుని జ్ఞానాన్వేషణలో ఒక జ్ఞాన ప్రబోధకుడిగా, స్ఫూర్తిదాతంగా ప్రోత్సహకునికిగా ఉపాధ్యాయుడు అతిముఖ్యమైన పాత్ర నిర్వహణపై ప్రతిబింబిస్తాయి. దేశంలోని విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనప్పటికి, ఒక వృత్తి వృద్ధి చెందుటలో ఇప్పటికి వెనుకడుగు వేస్తునే ఉంది. 1948 – 49 సం॥నకు ఒకసారి వెళితే యూనివర్సిటీ విద్యాకమీషన్ "ఈ దేశ ప్రజలు విద్యను ఒక వృత్తిగా చాలా నెమ్మదిగా గుర్తిస్తున్నారు. అందుకోసం ఇతర వృత్తులలో వలెనే దీనికి కూడ తీవ్రంగా (Intensive) తయారుచేయాలి" అని వ్యక్తం చేసింది. ఈ ప్రవచనం ఇప్పటికి వర్తిస్తుంది. జాతీయ పాఠశాల వ్యవస్థకు సమర్థవంతులైన ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను కాదనలేము. అభ్యాసకుని విద్యాసాధన, గుణాత్మకత ఆర్థిక స్థాయిలో ఉపాధ్యాయుని సామర్థ్యం, స్పృహ, ప్రేరణపై ఆధారపడి ఉంది.

ఉపాధ్యాయుల అకడమిక్, వృత్తిపర ప్రమాణాలు విద్యా ఆశయాల సాధనలో పాఠశాల విద్యలో స్పష్టమైన అంశమని మీరు అంగీకరించగలరు. వృత్తి పూర్వక, వృత్యంతర శిక్షణ కార్యక్రమాల ద్వారా సమర్థవంతమైన ఉపాధ్యాయులను తయారుచేయడం, తద్వారా వృత్తిని అభివృద్ధిచేయడం ఉపాధ్యాయ విద్యావ్యవస్థ ఆశయం, ఒక వెలుగు తున్నదీపం మాత్రమే మరొక దీపాన్ని వెలిగించగలదు. అందుకు ఉపాధ్యాయ శిక్షణ ప్రధానమైనది. ఒక ఉపాధ్యాయుడు తాను అభ్యాసకుడిగా ఉన్నప్పుడే ఇతరులు నేర్చుకొనుటకు కృషి చేస్తాడు. ఒక ఉపాధ్యాయుడు అనేక పాత్రలను నిర్వహించవలసి వస్తుంది. వాటిని గురించి తెలుసుకుందాం.

### 6.5.1 ఉపాధ్యాయుని బహువిధపాత్ర

విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుడు బహువిధపాత్ర పోషిస్తున్నాడు. మొత్తం విద్యా వ్యాపకానికి (transaction) ప్రత్యేకించి పాఠశాల, స్థానిక స్థాయిలో అతడు/ఆమె ఒక నిర్వాహకుడుగా పనిచేస్తాడు. అతడు/ఆమె నిర్వహించే బహువిధపాత్రలు కింది విధంగా ఉన్నాయి.

- తరగతిలో ఉపాధ్యాయుడు ఒక బోధకుడు, అభ్యసనకు ఒక సౌకర్యకర్త, NCF - 2005 ప్రకారం ఉపాధ్యాయుడు తరగతిగది సహ-జ్ఞాన నిర్మాత.

- ఉపాధ్యాయుని అన్ని బోధనాభ్యసన కృత్యాల నిర్వహణాధికారి. ఒక నిర్వాహకునిగా ఉపాధ్యాయుడు తరగతిగదిలో, పాఠశాలలో అన్ని రకాల విద్యా కృత్యాలను నిర్వహిస్తాడు. మీరు ఎప్పుడైనా తరగతిగదిలో ఏదైనా కృత్యం లేదా వేడుకను నిర్వహించారా? ఎన్ని వస్తువులు/విషయాలు/వనరులు అవసరమౌతాయి? మీరు సమకూర్చుకునే వనరుల జాబితాను తయారుచేయండి. ఒక వేళ అవి చాలా ఎక్కువ అవసరం, తక్కువ సమయం ఉంటే ఏంచేస్తారు? మరొకరిని వాటిని నిర్వహించడానికి సహాయంగా తీసుకొంటారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కృత్యాన్ని విజయవంతంగా పూర్తిచేయడానికి ఒక ఉపాధ్యాయునిగా మీరు విద్యార్థులకు, ఇతర వ్యక్తులకు సరైన నాయకత్వం వహించి సమన్వయంతో చక్కగా నిర్వహించగలగాలి.

- విద్యార్థులను తమ జీవితంలో అత్యధిక శక్తివంతులుగా తయారుచేసేందుకు వారికి ఉపాధ్యాయుడు ఒక కౌన్సిలర్‌గా సహాయపడాలి పిల్లవాడు సరైన కోర్సులను ఎంపిక చేసుకునేందుకు చక్కటి అవకాశాలు ఏవి, ఎక్కడున్నాయో అతడు/ఆమె తోడ్పడాలి. పిల్లలు వ్యక్తిగతంగా, విద్యాపరంగా సమస్యలను సాధించే సామర్థ్యాన్ని ఏర్పరుచుటకు కృషిచేయాలి ఈ విధంగా ఉపాధ్యాయుడు, పిల్లల సిద్ధంగా ఉన్న సమాధానాలను ఇవ్వకుండా, స్వయంగా సమస్యలను సాధించుకొనుటకు అవసరమైన మార్గదర్శనం చేయాలి. ఉపాధ్యాయుడు సున్నితంగా, పరిశీలకుడిగా, సహానుభూతితో లక్ష్యాత్మకంగా ఉంటూ, పిల్లలను ప్రేమిస్తూ, వారికి రక్షణకల్పిస్తూ, వారు మీపట్ల నమ్మకం కల్గిఉండేటట్లు మెలగాలి. తెలియని దాని నుండి తెలిసిన వానికి అతడు ప్రయాణం సాగించాలి.

- ఉపాధ్యాయుడు కార్యపరిశోధనను పాఠశాల స్థాయిలో నిర్వహించి బోధనలో ప్రత్యేక సమస్యలను పరిష్కరించడం, నూతన పద్ధతులను ప్రవేశ పెట్టడం వంటివి చేపట్టు జ్ఞాన ఉత్పత్తిదారునిగా రూపొందాలి.

- ఉపాధ్యాయుడు పాఠశాలకు - స్థానిక సమాజానికి వారధి వంటివాడు. పాఠశాల అక్కడి సమాజానికి ఒక ఉపవ్యవస్థ పాఠశాల స్థానిక సమాజం మధ్య ప్రత్యేక అనుబంధాన్ని విద్యాహక్కు చట్టం ప్రత్యేకంగా పేర్కొంది. ఇటు పాఠశాల, అటుస్థానిక సమాజం ప్రయోజనం పొందునట్లు ఉపాధ్యాయుడు పరస్పర సంబంధాన్ని అన్వేషించాలి. పాఠశాల, వనరులకు స్థానిక సమాజంపై ఆధారపడితే సమాజ అభివృద్ధికి పాఠశాల దోహదపడుతుంది.

- సాంఘీక మార్పుకు ఉపాధ్యాయుడు ఒక ఏజెంట్‌గా కూడ పనిచేస్తాడు. ఇందుకు అతని పాత్ర పాఠశాల నుండి స్థానిక సమాజవైపు క్రమంగా సమాజం వైపుకు కొనసాగుతుంది. శాస్త్రీయవైఖరి అవసరాన్ని మన మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొనగా, అది ఉపాధ్యాయుడు పిల్లల్లో ఇనుమడింపజేయాలి (inculcate).

- రాజ్యాంగంలో పేర్కొన్న ప్రజాస్వామ్య ఆశయాలను విద్య ఆచరింపజేయడంపై జాతీయ విద్యావిధానం – 1986 (NPE - 1986) విచారం వ్యక్తం చేసింది. దేశ సాంఘీక ఆశయాలను తరగతిగదులలోకి అనువదించడం, దేశ దార్శనికత కొరకు భవిష్యత్ తరాన్ని చేయడంకోసం ఉపాధ్యాయుడు ఒక ఏజెంట్‌గా పనిచేస్తాడు.
- ఒక నాయకునిగా ఉపాధ్యాయుడు తరగతి, పాఠశాల, స్థానిక సమాజానికి మార్గ దర్శనం చేస్తాడు. ఈ దిశగా అభివృద్ధి కొరకు అతడు/ఆమె నాయకత్వం లక్షణాలు/నైపుణ్యాలు అనగా నిర్ణయాలు తీసుకోవడం, అందుబాటులో ఉన్న వనరులను సక్రమంగా వినియోగించడం ఊహించని సమస్యలు ఎదురైతే వాటికి పరిష్కారం కనుగొనడంవంటివి కల్గి ఉండాలి ప్రభావంతమైన ఉపాధ్యాయుల పనికి ఇది కూడ ఒక ప్రధానమైనపాత్ర.
- బోర్డాయ్ కమిటీ (2009) విద్యాహక్కు చట్టం, దాని అమలు సందర్భంలో, విద్యలో ఉపాధ్యాయుని పాత్ర ప్రధానమైనదని SSA పేర్కొంది. ఎలిమెంటరీ విద్య సంస్కరణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని విద్యాహక్కు చట్టం గుర్తించింది. బాలికలు, అననుకూల, అణగారిన వర్గాల పిల్లలందరు తరగతిగదిలో ప్రవేశం పొంది చదువుకొనసాగించే విధంగా వారిని ప్రేరణ చెందించాలి. ఇలాంటి కార్యక్రమాలకు కృషిచేసి విద్యాభివృద్ధికి పాటుపడే ఉపాధ్యాయులకు రాష్ట్రపతిచే ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డును ప్రకటించేటట్లు చూడాలి.

### 6.5.2 సర్వశిక్ష అభియాన్‌లో పేర్కొన్న ఉపాధ్యాయుని పాత్ర




**పటం :** SSA పాఠశాలలో ఉపాధ్యాయుడు

**Source :** http://cms.boloji.com/articlephotos/100-Day10.jpg

పాఠశాల వ్యవస్థలో నిర్ధారిత మార్పులు తేవడానికి, ఉపాధ్యాయుడు ఒక కాంతిపుంజం (torch bearer)లో అతనిపై పూర్తి విశ్వాసముంచింది. ఒక ఉపాధ్యాయుడుగా మీరు మార్పుకు సృష్టికర్త అనుట యధార్థం. SSA ఉపాధ్యాయులు నిర్వహించే అనేక పాత్రలను పేర్కొంది. అవి

నోట్స్

**1. పాఠశాల బయటగల పిల్లలకు (out of school children) సహకారం :**

అందరికి విద్య అనే ప్రయాణంలో ఏ ఒక పిల్లవాడు మిగలకుండా పిల్లలందరిని పాఠశాలలో చేర్పించాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం సముచిత వయస్సు, స్థాయిగల ప్రవేశం పొందిన పిల్లలకు నిరంతర సహాయం అందించాలి.

**2. వ్యత్యాసాలు తొలగించుట :**

వివక్షపూరిత ఆచరణను పాఠశాలలో అమలు పరచాలన్నా లేదా అమలుపరచకూడదు అన్న అంశంలో ఉపాధ్యాయుడు కీలకపాత్ర వహిస్తాడు. సమయానుకూలంగా అనువైన చర్యలు ఉపాధ్యాయుడు తీసుకోవడం పిల్లవాని సంపూర్ణ అభివృద్ధికి గుండెకాయ వంటివి. ఇవి ప్రస్తుత స్థితిని దీర్ఘకాలంలో మార్చుతాయి.

**3. సమ్మిళిత తరగతి గదులు :**

వృత్తి పూర్వక శిక్షణ ఇచ్చేనాటి దశ నుండి సమ్మిళిత తరగతి భావనను కల్పించుటకు ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయడం జరుగుతుంది. సాధారణ తరగతిలో విభిన్న సామర్థ్యాలుగల పిల్లలను (CWSN) మిళితం చేయాలి. నిపుణులచే ప్రత్యేక మాడ్యూలును రూపొందించి ఉపాధ్యాయ విద్యా, శిక్షణ కార్యక్రమాలలో వినియోగించవలసి ఉంది. బ్లాకు/మండల స్థాయిలో పమ్మిళితం చేయడంలో ఏర్పడే ప్రత్యేక సమస్యలపై 20 రోజుల ప్రత్యేక వృత్యంతర శిక్షణను నిర్వహించాలి.

**4. ఉపాధ్యాయుల ప్రవర్తనకుగల నియమాలు :**

విద్యాహక్కు చట్టంలో శారీరక దండన, వేధింపులపై నిషేదానికి కొన్ని నియమాలు చోటుచేసుకొన్నాయి. ఆ నియమాలను ఖచ్చితంగా పాటిస్తే వివక్షపూరిత ఆచరణ అంశాలు తొలగిపోగలవు ఉదాహరణకు దళిత పిల్లలచే శ్రామిక పనులను (menial tasks) చేయించేడం.

**5. ప్రభావవంతమైన బోధన ఉపకరణాల అభివృద్ధి :**

బోధనాభ్యసన ఉపకరణాల అభివృద్ధి, తరగతిగదిలో వాటిని వినియోగించుటలో ఉపాధ్యాయునికి సహాయపడడం వల్ల సాంఘీక అవరోధాలు తొలగిపోవుటకు అవకాశం కలదు. ఉపకరణాల అభివృద్ధిలో విషయనిపుణులు, పౌరసమాజంలోని గ్రూపుల నుండి సాంకేతిక సహకారాన్ని వినియోగించుకోవాలి.

**6. పాఠశాల అభివృద్ధి ప్రణాళిక నిర్వహణ :**

పాఠశాల యాజమాన్య కమిటీల (SMCs) ద్వారా సమాజ సహకారం తీసుకొని పాఠశాల అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, నిర్వహించి పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలి.

పైన చర్చించిన, పాఠశాల వ్యవస్థలో ఉపాధ్యాయుని పాత్రకు చెందిన అంశాలు సూచింపబడినవే కాని, ఇవే పూర్తిస్థాయికి (exhaustive) చెందినవికావు. ఉపాధ్యాయుని అంత కీలకమైన వ్యక్తి విద్యాభివృద్ధికి వేరే ఎవరు సరిపోలరు. అందువల్ల ఉపాధ్యాయుని వృత్తి అభివృద్ధి చాలా ముఖ్యం. దీని గురించి తర్వాత సెక్షన్‌లో చదువగలరు.

నోట్స్

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 3**

**ఈ కింది ప్రశ్నకు సమాధానాన్ని ఇచ్చిన స్థలంలో రాయండి**

1. పాఠశాల, స్థానికసమాజ పరిస్థితులలో ఉపాధ్యాయుని యొక్క ఐదు పాత్రలను రాయండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 6.6 ఉపాధ్యాయుల వృత్తి వికాసం/అభివృద్ధి

ఉపాధ్యాయుని అభివృద్ధి ఒక సమగ్ర ప్రక్రియ ఇందులో అనేక అంశాలు/కోణాలు అనగా మూర్తిమత్వం, విద్యాప్రణాళిక, వ్యూహాలు, నిర్వహణ నైపుణ్యాలు వంటివి కూడి ఉంటాయి. వేగవంతంగా జ్ఞానం విస్తరిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు తమను తాము కొత్త విషయాలను పెంపొందించుకోవాలి. విద్యావిషయక, సాంఘీక వాస్తవికాలు తెలిపేదేమంటే ఉపాధ్యాయులు ఎల్లప్పుడు అభివృద్ధి దిశలోనే నడుచుకుంటారు.

ఉపాధ్యాయుని వృత్తి వికాసానికి ప్రత్యామ్నాయాలను మనం జాగ్రత్తగ పరిశీలిస్తే, వృత్తిలో రెండు ధోరణులు ప్రధానంగా కనిపిస్తాయి.

i) సంస్థల ద్వారా నిపుణుల సహాయంతో నిర్వహించే అవసరమైన నిరంతరం వృత్యంతర శిక్షణా కార్యక్రమాలు

ii) స్వయం అభ్యసనం, సమవయస్కుల అభ్యసనం, సమాజంలో పరస్పర ప్రతిచర్యల ద్వారా అభ్యసనం

పై వాటిలో రెండవది విస్తృతంగా విస్తరించబడింది. అనగా నియంత్రణ పూరిత వృత్యంతర శిక్షణా కార్యక్రమం నిర్వహించినప్పటికి సమాజంలో పరస్పర ప్రతి చర్యల ద్వారా అనుభవ పూర్వకంగా స్వయం అభ్యసనానికి ప్రాధాన్యత ఇవ్వబడింది.



**ఉపాధ్యాయుల వృత్తి వికాసం**

**Source: :http://www.thehindu.com/multimedia/dynamic/00515/29mar_tysubns03_Tak_515979e.jpgachers.**

నోట్స్

వృత్త్యంతర శిక్షణకు అనేక నమూనాలు కలవు. వాటిలో ముఖ్యమైనవి.

- **ముఖాముఖి సంస్థాపరనమూనా :** ఇందులో శిక్షణా సంస్థతో ఉపాధ్యాయులచే నేరుగా తరగతి బోధన గావించడం ద్వారా శిక్షన ఇవ్వబడుతుంది. ఉపన్యాసం, ప్రదర్శన, చర్చ, ప్రాజెక్టు పని వంటి బోధనా వ్యూహాలను ఈ శిక్షణలో అనుసరిస్తారు. ఈ నమూనా ద్వారా సమయంలో ఎక్కువ మొత్తంలో/చాలా మందికి ఒకేసారి శిక్షణ ఇవ్వలేము.
- **అంచెలవారి నమూనా (Cascade Model):** దీనిలో రెండు లేదా మూడంచెల వ్యవస్థ ద్వారా శిక్షణ ఇవ్వబడుతుంది. మొదటి / పై స్థాయిలో కీలక రిసోర్సు వ్యక్తులకు శిక్షణ ఇవ్వబడుతుంది. వారు తర్వాత (రెండవ) స్థాయిలోని రిసోర్సు వ్యక్తులకు శిక్షణ నిస్తారు. తిరిగి వీరు చివరి స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణనిస్తారు. ఈ నమూనాలో ఎక్కువ మందికి శిక్షణ ఇవ్వవచ్చు కాని భావప్రసార లోప ప్రభావం (transmission loss) కనిపిస్తుంది.
- **దూర విద్య నమూనా:** ఈ నమూనాలో బహుళ మాధ్యమాలు అనగా ముద్రణ సామాగ్రి, శ్రవణ, దృశ్య సామాగ్రి, చిత్రాలు ఉపయోగించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడుతుంది. సాంకేతికత త్వరితగతిని వృద్ధి చెందుతున్న తరుణంలో టెలికాన్ఫరెన్సులు, విడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా శిక్షకులు మరియు శిక్షణార్థుల మధ్య దూరం తగ్గిపోతుంది. సామాజిక నెట్‌వర్క్ సైట్‌లను 24 గంటల వినియోగించుకోవచ్చు. ఈ విధానంవల్ల తక్కువ సమయంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులకు భావప్రసార లోపం లేకుండా శిక్షణ ఇవ్వవచ్చు.

మరికొన్ని అంశాలను మనం దృష్టిలో ఉంచుకోవాలి. ఇతర సంస్థలలోకి ఉపాధ్యాయులను పంపి శిక్షణనివ్వడాన్ని అఫ్‌సైట్ విధానం (off-site approach) గా మరియు ఉపాధ్యాయులు పనిచేసే చోటనే శిక్షణనిస్తే ఆన్‌సైట్ విధానం (on-site approach)గా పిలుస్తారు. ఈ రెండింటిలో ఆన్‌సైట్ విధానానికే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

### 6.6.1 జాతీయ స్థాయిలో వివిధ ప్రయత్నాలు

ఉపాధ్యాయ వృత్తి వికాస ప్రాధాన్యతను అనేక కమీషన్‌లు, కమిటీలు నొక్కి చెప్పాయి. నిరంతరంగా ఉపాధ్యాయులకు వృత్త్యంతర శిక్షణ నిర్వహణపై జాతీయ విద్యా విధానం – 1986, దాని కార్యాచరణ – 1992 (NPE-1986 its POA-1992) అసంతృప్తిపై ప్రత్యేకం చేశాయి. DPEP, SSA మరియు విద్యా హక్కు చట్టం–2009 ఈ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. 1986 సం॥లో జాతీయ విద్యా పరిశోధన శిక్షణా మండలి (NCERT) పాఠశాల ఉపాధ్యాయులకు సామూహిక శిక్షణ (PMOST)ను ప్రారంభించింది. NPE–1986 లోని నూతన ప్రాధాన్యత రంగాలపై ఉపాధ్యాయులకు శిక్షణ నివ్వడం దీని ప్రధాన లక్ష్యం. ఉపాధ్యాయులందరికి శిక్షణ నివ్వడానికి అంచెల వారి వ్యవస్థ అవసరం అయ్యింది. 1993–94 సం॥లో NCERT మళ్ళీ ప్రాథమిక ఉపాధ్యాయులకు ప్రత్యేక ఓరియెంటేషన్ (SPOT) పేరిట ఆపరేషన్ బ్లాక్ బోర్డు (OBB) సామాగ్రి వినియోగం, కనీస అభ్యసన సామర్థ్యాలు (MLLs) తద్వారా కృత్యాధార బోధన, విద్యార్థి కేంద్రిత అభ్యసన విధానంపై

శిక్షణా కార్యక్రమం ప్రారంభించబడింది. లక్ష్యాల సాధనకు రెండు రకాల శిక్షణ ముఖాముఖిగా నిర్వహించడం, స్వయం అభ్యసన సామాగ్రి తయారు చేసి ఉపయోగించడం జరిగింది.

DPEP కార్యక్రమం కింద డైట్ (DIETs)లతో పాటు మండల / బ్లాక్ రిసోర్సు కేంద్రాలు (BRCs), క్లస్టర్ రిసోర్స్ కేంద్రాలు (CRCs) దేశమంతటా ఏర్పాటు చేయబడినవి. ఇవి ప్రత్యేకించి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు అభ్యసన కేంద్రిత బోధనావిధానాలపై వృత్యంతర శిక్షణనిచ్చే పాఠశాల ఆధారిత సహకారాన్ని ఉపాధ్యాయులకు అందించే ఉద్దేశ్యంతో నెలకొల్పబడినవి. SSA కూడ ఉపాధ్యాయులకు ప్రతి సం॥ 20 రోజుల శిక్షణ, నిరంతర ఉపాధ్యాయ విద్యను అందించాలని ప్రముఖంగా పేర్కొంది. గతంలో ఇచ్చిన శిక్షణా సదుపాయాలను పునరనవీకరించాలని నిర్ణయించింది. నిర్మాణాత్మక అభ్యసన విధానాలు, సాంఘిక సమ్మిళితాల వంటి ఆధునాతన ఇతి వృత్తాలను శిక్షణలో చేర్చాలి.

శిక్షణ పొందని ఉపాధ్యాయుల సంఖ్యను దృష్టియందుంచుకొని ప్రాథమిక ఉపాధ్యాయుల అవసరాలు, వారి వృత్తి వికాసం కోసం దూరవిద్యను ఎంచుకోబడింది. ఉపాధ్యాయులు పనిచేసే స్థలం నుండి దూరంగా వెళ్ళనవసరం లేకుండా వారికి జ్ఞానాన్ని అందించడం, అవగాహన పరచడం, నిత్యకృత్యాల ఆచరణకు నైపుణ్యాలను పెంపొందించడం దూరవిద్య ఒక అద్వితీయమైన, శక్తివంతమైన కార్యక్రమం. శిక్షణ, స్వయం అభ్యసన సామాగ్రి, అధునాతన సాంకేతిక విజ్ఞానం ద్వారా దృశ్య శ్రవణ, అంతర్జాల వినియోగం, సమ వయస్కులు, విద్యార్థులో ఉపాధ్యాయుల మధ్య పరస్పర ప్రతిచర్యలో మొదలగు వాటి ద్వారా శిక్షణ ఇవ్వబడుతుంది.

SSA కింద దూరవిద్య ద్వారా అధిక సంఖ్యలో వృత్యంతర శిక్షణను ఇచ్చే బాధ్యత దూరవిద్యా కార్యక్రమం - సర్వశిక్ష అభియాన్ (DEP-SSA)కు అప్పగించబడింది. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (NCTE) ప్రమాణాలకు అనుగుణంగా పాఠశాలల్లో పనిచేస్తున్న శిక్షణ పొందని ఉపాధ్యాయులకు IGNOU, NIOS డి.ఎల్.ఎడ్ కార్యక్రమాన్ని ప్రారంభించాయి.

ఉపాధ్యాయులు ఒంటరిగా (Isolate) శిక్షణపొంది పని చేయడం లేదు. వారు సమాజంలో మమేకమై సేవ చేస్తున్నారు. విద్యా పెరుగుదల, అభివృద్ధిని ఉపాధ్యాయులు, సమాజం పరస్పర సంబంధాలను కలిగి ఉండాలని SSA, విద్యా హక్కు చట్టంలోపేర్కొనబడింది. రాబోయే ఉప-సెక్షన్‌లో ఆ సంబంధం గురించి అన్వేషిద్దాం.

### 6.6.2 స్థానిక సమాజం - అభివృద్ధి

**కృత్యం - 3**

మీ తాత నానమ్మ / అమ్మమ్మలు చెప్పిన కథలను జ్ఞప్తికి తెచ్చుకొని ఆ కథలలో ఏమైనా సందేశాలున్నాయా? ఒక ఉపాధ్యాయునిగా దానిని మీరు పాఠశాల విద్యకు సంబంధం ఏర్పరచవచ్చు.

స్థానిక సమాజంలో పరస్పరప్రతి చర్య ద్వారా వృత్తి వికాసం

Source: http://www.ssa.tn.nic.in/images/Gallery/ABL-01.jpg

పిల్లలలో విలువల అభివృద్ధికి స్థానిక సమాజంలోని అనేక మంచి కథలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. తరగతిగదిలో ప్రభావవంతమైన బోధనాభ్యసనకు స్థానిక సమాజం అత్యున్నతమైన వనరు, సమాజ వనరుల వినియోగాన్ని రాబోవు ఉపవిభాగంలో చూద్దాం.

### 6.2.2.1 స్థానిక సమాజం – ఒక వనరు

గత పుస్తకంలో మీరు స్థానిక సమాజం గురించి చదివి ఉన్నారు. స్థానిక సమాజం అంటే మీ చుట్టూగల సాంఘిక, సహజ పరిసరాలు. అవి అత్యంత విలువైన వనరుగా అంగీకరిస్తారని భావిస్తున్నాం. సంవత్సరాల తరబడి సమిష్టి ప్రయత్నాల ఫలితంగా ప్రతికుటుంబం – అమ్మమ్మ / నానమ్మలు చెప్పే కథలు, పాటలు జానపదగేయాలు పద్యాలు, సామెతలు, నృత్యాలు సాంప్రదాయ వృత్తి నైపుణ్యాల రూపంలో విశాల పరిధిలో జ్ఞానం, నైపుణ్యాలను ఒక తరం నుండి మరొక తరానికి అందజేస్తుంది. ఆరోగ్యం, జీవన శైలుల సమస్యలకు ఇంటిలో లేదా స్థానికంగా అందుబాటులో గల పరిస్కారమార్గాలను 'దాడికి నస్కే', 'దాడి మరియు వానికి కహానియా' పూస కాలనుజ్ఞప్తికి తెచ్చుకొండి. ఈ లాంటి స్థానిక పరిజ్ఞానాన్ని పాఠశాలలో సమైక్యం చేసి వినియోగిస్తే పిల్లలకు ఒక సంపన్నమైన, శక్తివంతమైన అభ్యసన వనరుగా ఉపయోగపడుతుంది. స్థానిక సమాజ పరిజ్ఞానం సమగ్రంగా ఉంటుంది కాబట్టి అన్ని రకాల పాఠ్య విషయాలు అనగా భాష, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రాలలో బోధనాభ్యసనకు ఒక సంపన్నవనరుగా ఉపయోగించవచ్చు.

ఈ వయస్సుగల పిల్లలు మూర్త ప్రచాలక నిబంధన దశలో ఉంటుందని ఒకసారి గుర్తుకు తెచ్చుకొండి. భావనల ఉద్భవంలో స్థానిక పరిసరం మూర్తమైన ఉదాహరణలను కల్పిస్తుంది.

ఒక ఉపాధ్యాయునిగా మీరు తరగతి గది బయటి ప్రపంచాన్ని తరగతి విద్యా ప్రణాళికకు సంబంధం ఏర్పరచాలి. వాటిని సమైక్యపరచాలి. ఉదాహరణకు భాషకు సంబంధించి స్థానిక కథలు, పద్యాలు, పాటలు, స్థానిక సమస్యలపై నాటికలు వంటివి వనరులుగా ఉపకరిస్తాయి. సమాజంలోని అన్ని కార్యకలాపాలు గణితం, సామాన్య శాస్త్రాలతో వివిధ స్థాయిలు (degrees)గా ఇమిడి ఉండి యువ (young) పిల్లలకు మూర్త భావనలు కల్పించుటలో సహాయ పడతాయి. వ్యవసాయ కార్యకలాపాలు సామాన్య, గణిత భావనలకు ఉత్తమ వనరులుగా పనిచేస్తాయి. వడ్రంగం, కుమ్మరి వంట చేయడం, రవాణా వంటి సాంఘీక శాస్త్ర భావనలకు సజీవ ఉదాహరణలు. మొత్తం స్థానిక సమాజం పిల్లలకు ఒక సాంఘిక శాస్త్రప్రయోగశాలగా ఉపయోగపడుతుంది. మన దేశస్వాతంత్ర్యానికి పూర్వపు రోజులలో మహాత్మాగాంధీ ప్రవేశపెట్టిన 'బేసిక్ విద్య' లేదా 'బునియాదీ శిక్ష' సమాజంలో ప్రాతిపదిక విద్యగా ప్రోత్సహించబడింది. అది పాఠశాల విద్యకు సమాజాన్ని ఒక వనరుగా వినియోగించే లక్షణాన్ని కల్గి ఉంది. మహాత్మా గాంధీ 'ఖాదీ కొరకు చక్రం' అనునది కేంద్ర ఇతివృత్తంగా స్థానిక క్రాఫ్ట్ ఉపయోగించాలని ప్రభోదించారు. ఉపాధ్యాయుడు దీనిని స్థానిక చరిత్ర, భూగోళం, ఆర్థిక

శాస్త్రం, మానవ అభివృద్ధి శాస్త్రం, సామాజిక శాస్త్రంతో సంబంధం ఏర్పరుచవచ్చు. పిల్లలు స్థానిక ఇతివృత్తాన్ని ఉపయోగించి పొందే జ్ఞానం, నైపుణ్యాలు పాఠశాల జ్ఞానాన్ని తరగతిగది బయట నిజ జీవితంతో అనుసంధాన పరుచవచ్చు.

NCF- 2005 కూడ పిల్లలు తరగతిలో పొందిన జ్ఞానాన్ని పాఠశాల బయటి నిజ జీవితంతో అనుసంధాన పరుచవలసిన అవసరం ఉందని సిఫారసు చేసింది. పాఠశాలలు ఈ స్ఫూర్తితోపెంచి పోషించబడాలి. ఎందుకంటే ఉపాధ్యాయులు స్థానిక సమాజంతో దగ్గరగా పనిచేస్తూ సమాజం ఒక జ్ఞాన భాగస్వాములుగా ఉపయోగిస్తూ పాఠశాల నిర్వహణకు, అభివృద్ధికి దోహదపడతారు.

**6.6.2.2 పరస్పర అభివృద్ధి – ఉపాధ్యాయులు – స్థానిక సమాజం**

మీరు 2 వతరగతిలో ఉన్నప్పుడు ఆ తరగతి ఉపాధ్యాయుడిని గుర్తుకు తెచ్చుకొండి అతడు/ఆమె గురించి మీ అనుభూతి ఎలా ఉండింది?ఎవరిని ఉత్తమ ఉపాధ్యాయునిగా పరిగణిస్తారు?

అదొక అంతరీకరణ (introspection) సంఘటన. మీ అభివృద్ధిలో వారు నిర్దిష్టమైన పాత్రను నిర్వహించి ఉండవచ్చు మనలో చాలామంది అత్యంత ప్రభావవంతమైన బోధన అనగా ఆకర్షణీయంగా, విద్యార్థికేంద్రితంగా, స్నేహపూర్వక వాతావరణంలో బోధనాభ్యసన ప్రక్రియను క్రియాత్మకంగాను, అర్థవంతంగా కొనసాగిస్తూ తరగతిగదిలోని విషయజ్ఞానాన్ని తరగతిబయటి ప్రపంచంతో అనుసంధానిస్తారు.

ఉపాధ్యాయుడు తరగతిగదిలో బోధించడంతో పాటు బయటి ప్రపంచాన్ని ఒక వనరుగా తన బోధనాభ్యసన ప్రక్రియలో వినియోగిస్తాడు. పిల్లలు పాఠశాలకు ఆనందంగా నేర్చుకోవడానికి. వచ్చేందుకు అతడు/ఆమె, విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానిక సమాజాన్ని అవగాహన చేసుకోవాలి. స్థానిక సమాజ పరిస్థితులలో ఉపాధ్యాయుడు క్రియాశీలక పాత్రపోషించాలి, స్థానిక సమాజంలోని వివిధ అంశాలతో పనిచేస్తూ ఉపాధ్యాయుడు తన వృత్తి నైపుణ్యాలను అభివృద్ధిపరుచుకుంటాడు.

వీటిలో ఈ కింది అంశాలు కూడ ఇమిడి ఉంటాయి.

i) ప్రభుత్వ రంగంలోని పాఠశాలల్లో అనేక మంది పిల్లలు మొదటి తరానికి చెందిన వారు ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలోని తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపేలా చేయడంపై విద్య యొక్క ప్రాధాన్యతను తల్లిదండ్రులకు తెలియజెప్పడం అతి పెద్దసవాలు. అతడు చాక చక్యంగా తన పాత్రను నిర్వహించడం ద్వారా తల్లిదండ్రుల పట్ల విశ్వాసాన్ని/నమ్మకాన్ని చూరగొంటాడు. ఫలితంగా తమ పిల్లలను పాఠశాలకు పంపించడానికి ముందుకువస్తారు. ఉపాధ్యాయుడు పిల్లలను పాఠశాలలో నమోదుచేయడంలో పాఠశాల యాజమాన్య కమిటీల (SMCs) సహకారం తీసుకోవాలి. అతడు క్రమంగా సాంఘీక, నాయకత్వ, నిర్వహణనైపుణ్యాలను వృత్తి అభివృద్ధిలో భాగంగా అమలుపరుస్తాడు.

ii) ఉపాధ్యాయులు జాతీయ అక్షరాస్యత ఉద్యమాలు, వయోజన విద్యాకార్యక్రమాలను నిర్వహించడంలో తన వంతుపాత్రను పోషించాలి. కష్టతరమైనప్పటికీ, నిరక్షరాస్యులైన వయోజనులను, విద్య ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ వారిని వయోజన విద్యవైపు ప్రేరేపించాలి. దీని వల్ల స్థానిక సమాజంలోని విద్యాస్థాయి స్పష్టంగా తెలుస్తుంది. దీనిని బట్టి పిల్లలు పాఠశాలలో ప్రవేశం, చదువుకొనసాగింపుకు ప్రజల/సమాజ సహకారాన్ని మదింపుచేసుకోవచ్చు.

iii) స్థానిక సమాజంలోని గ్రామీణ జానపదాలు, ఆరోగ్యం, అభివృద్ధి సమస్యలపై అనగా టీకాలు, జనాభానియంత్రణ చర్యలు, గర్భంధరించడం, శిశుజనన సమయం ఇంటిలోపల, బయట పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, అంటువ్యాధుల వంటి వాటిపై ప్రజలను చైతన్య వంతులను చేయాలి. విద్యావంతుడైన ఒక ఉపాధ్యాయునిగా విశాల దృక్పథంతో ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరుచుకొని వారికి సరైన సమాచారం అందించడం సమస్యల పరిష్కారంలో ఒక సాంఘీక డాక్టర్‌గా అవసరమైన సహాయం అందించాలి. ఈలాంటి చైతన్యవంత కార్యక్రమాలు పాఠశాలలో కూడా పిల్లలకు నిర్వహించాలి. పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

iv) సమాజంలో కొన్ని సార్లు అధిక విద్యార్హతలు, ఉన్న వ్యక్తిగా పరిగణింపబడుతాడు. అందువల్ల సమాజ సభ్యులు ముఖ్యంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులను తమ పిల్లలకు తమకంటె ఎక్కువగా 'రోల్‌మాడల్'గా ఆశిస్తారు. కావున ఉపాధ్యాయుడు తనకు తాను సత్ప్రవర్తనుకల్గి పిల్లలకు ఆదర్శంగా నిలవాలి.

v) గ్రామీణ సమాజంలో ఎక్కువగా నిరక్షరాస్యులు లేదా తక్కువ చదువుకున్న వారుంటారు. కాబట్టి వారికి సంబంధించిన కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు మార్గదర్శకుడిగా పనిచేయాలి. సమాజ సభ్యులు తమకు సమస్యలు వచ్చినప్పుడు ఉపాధ్యాయులు ఆ సమస్యలకు పరిష్కారం చూపుతారనే ఆశతో వారిని సంప్రదిస్తారు. అందువల్ల ఒక కౌనిల్స్‌గా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులు తమ కున్న జ్ఞానం, అనుభవాన్ని ఆధారం చేసుకొని సమాజ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.

vi) పట్టణ ప్రాంతాలలో గ్రామీణ సమాజంతో ఉన్నటువంటి సంబంధాలను ఇక్కడ నెలకొల్పలేని పరిస్థితులుంటాయి. అయినప్పటికి ఒక నాయకుడిగా ఉపాధ్యాయుడు ప్రతిఒక్కరితో కలుపుగోలు తనంతో వ్యవహరిస్తూ సత్సంబంధాలను నెలకొల్పి అన్ని ప్రాంతాల ప్రజలను/తల్లిదండ్రులను చైతన్య వంతులను చేయాలి.

దీని వల్ల మనకు తెలిసేదేమంటే అన్ని రకాల సమాజాలు ముఖ్యంగా గ్రామ కమిటీలతో బహువిధ పాత్ర పోషించాలి, కేవలం పాఠశాలలో పిల్లలకు ఒక బోధనకునిగానే కాకుండా తనకున్న అన్నీ లక్షణాలను ఉపయోగించి సమాజాభివృద్ధికి దోహదపడాలి. బహువిధమైన పాత్రలను

నోట్స్

నిర్వహించడానికి ఉపాధ్యాయుడు సహనం, సహానుభూతి, చేతనత్వం, సేవాభావం, మంచిశ్రోత, మానవప్రేమ వంటి లక్షణాలను కలిగి ఉండాలి. ఒకసారి వృత్యంతర ఉపాధ్యాయ శిక్షణను చూస్తే అవి ప్రాజెక్టులు, వ్యక్తి అధ్యయనాలపై దృష్టి కేంద్రీకరిస్తాయి. ఉపాధ్యాయుడు సమాజంలో పనిచేస్తున్నప్పుడు సమస్యలు పరిష్కారానికి అనేక అవకాశాలు వస్తాయి. ఉపాధ్యాయులు (SMC) ల భాగస్వామ్యంతో ప్రణాళికలను రూపొందించే, నిధులను సేకరించి అవసరమున్నంత మేరకు న్యాయబద్ధంగా ఖర్చుచేయాలి. లెక్కలను/పద్దులను సరిగా నిర్వహించాలి. సమాజ సభ్యులతో, నాయకులతో సఖ్యతతో మెలగడం ద్వారా చక్కటి భావప్రసార, సాంఘీక నైపుణ్యాలను ఆర్జించవచ్చు. ఆవిధంగా సమాజంతో కలిసి పనిచేస్తూ వృత్తి పరంగా అభివృద్ధిచెందాలి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

ఈ కింది ప్రశ్నకు సమాధానాన్ని ఇచ్చిన స్థలంలో రాయండి.

1. ఖాళీలను పూరించండి.

   ఎ) మహాత్మాగాంధీ ప్రతిపాదించిన పని ఆధారిత (indegenous) విద్య అంటే ..........

   బి) బ్లాక్ రిసోర్సు కేంద్రాలు (BRCs) క్లస్టర్ రిసోర్సు కేంద్రాలు (CRCs) .............. పథకం ద్వారా ఏర్పాటు చేయబడినవి.

   సి) NCERT ఉపాధ్యాయుల శిక్షణను ........... నమూనా ద్వారా నిర్వహించింది.

2. వృత్తి వికాసంపై మీకో తెలిసిన దానిని 4 లేదా 5 వాఖ్యాలలో రాయండి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 6.7 స్థానిక సమాజంలో ఉపాధ్యాయుని నాయకత్వం

ఉపాధ్యాయుడు తరగతిగదిలో బోధిస్తున్నను, లేదా సహపాఠ్యకార్యకాలాపాలకై బయట పనిచేస్తున్నను అతనికి/ఆమెకు నాయకత్వలక్షణం ముఖ్యమైనది. రాబోయే యూనిట్‌లో ఉపాధ్యాయుని నాయకత్వ నైపుణ్యాలను వివరంగా చర్చిద్దాం. పిల్లల పెరుగుదల, అభివృద్ధికి గాను ఉపాధ్యాయుడు సమాజ సభ్యులతో దగ్గరి సంబంధాలను కలిగి ఉండి పనిచేస్తాడని గత సెక్షన్‌లో చర్చించడం జరిగింది. ఉపాధ్యాయుడు తరగతిలో యువ అభ్యాసకులకు తన నాయకత్వంతో ముందుకు తీసికొని పోవడం ద్వారా పిల్లల్లో సమానంగా నాయకత్వ లక్షణాలను కల్పించాలి. ఒక వేళ ఉపాధ్యాయుడు తన నాయకత్వనైపుణ్యాలతో SMC సమావేశాల నిర్వహణ, ప్రణాళిక రచన, పాఠశాల ప్రణాళిక అమలు చేపట్టేగలిగితే అతనిలో చక్కటి సమన్వయ లక్షణం ఉన్నట్లు నిర్ధారించవచ్చు. విద్యాహక్కుచట్టం, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక రచనలో SMC సభ్యులు భాగస్వాములు కావాలని సలహానిచ్చింది.

పాఠశాలలో విద్యాకార్యక్రమాలకు ఉపాధ్యాయుడు బాధ్యత వహించాలి. అందుకు అతడు ప్రణాళికను రూపొందించి నిధుల వినియోగానికి SMC ఆమోదం పొందాలి. ఉపాధ్యాయుడు తరగతిగది. పాఠశాలతో పాటు సమాజానికి కూడ తన నాయకత్వాన్ని విస్తరించాలి. ఫలితంగా రాజకీయ పరంగా ఎలాంటి సంబంధంలేకుండా పాఠశాలలో సహజ, ప్రజస్వామ్య వాతావరణం నెలకొంటుంది. పాఠశాలలో ఉపాధ్యాయుడు లింగం, కులం, మతం, వర్గపరంగా ఎలాంటి వివక్షతకు చోటునివ్వకుండా అందరితో సమానంగా వ్యవహరించే సామర్థ్యం కలిగి ఉంటాడు. పాఠశాలకు వచ్చిన నిధులు, భవన నిర్మాణం, మధ్యాహ్న భోజన పథకం వంటి వాటికి సరైన లెక్కలు నిర్వహించి అనుభవంగడించాలి. గ్రామం/నివాసప్రాంతంలోగల SMC ప్రతినిధులను, లబ్దిదారులను భాగస్వాములను చేసి పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారుచేయాలి. పాఠశాల బలోపేతానికి గల అవసరాలు, పరిస్థితులను సందర్భానుసారంగా వారికి వివరించాలి. ఈ విషయమై SSA వికేంద్రీకృత, అవసర ఆధారిత, భాగస్వామ్య ప్రణాళికను కింది స్థాయి నుండి పైస్థాయికి (bottom up approach) అను విధానాన్ని పేర్కొంది. ఈ విధానాన్ని పాటించడానికి ఉపాధ్యాయుడు తన నాయకత్వ లక్షణాన్ని సంపూర్ణంగా వినియోగించాలి.

విద్యాహక్కు చట్టం పేర్కొన్న విధంగా పాఠశాల ఆధారిత ప్రణాళిక ప్రక్రియకు ఉపాధ్యాయుడు ఇరుసు/ఆధారం (fulcrum) వంటువాడు. నిర్దేశించిన లక్ష్యాల సాధనకు చొరవ చూపాలి. పాఠశాల క్యాచ్‌మెంట్ ఏరియాలోని సమాజ సభ్యులందరితో, అందులోని కోరోటీం సభ్యులను సంప్రదించి పాఠశాల అభివృద్ధి ప్రణాళికను చేపట్టాలి. వారి సలహాలు – సూచనలను పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో (SDP) చేర్చాలి. SDP ముందుగా క్లస్టరును, అక్కడి నుండి బ్లాక్/మండల్‌కు, ఆతర్వాత జిల్లాకు వెళుతుంది. ఒక విద్యావేత్తగా ఉపాధ్యాయుడు మొత్తం ప్రక్రియ అంతటిని తన నాయకత్వంలో నడిపించి పిల్లలు, పాఠశాల అభివృద్ధి తద్వారా విద్యాభివృద్ధికి దోహదపడాలి.

## 6.8 సారాంశం

పాఠశాల వ్యవస్థలో ఉపాధ్యాయుడు కీలకపాత్ర వహిస్తాడు కాబట్టి పిల్లల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధిలో అత్యంత ప్రభావాన్ని చూపుతాడు. పాఠశాల వ్యవస్థలో ఉపాధ్యాయులు అద్వితీయ వ్యక్తులుగా జాతీయ జ్ఞాన కమీషన్ (NKC) గుర్తించింది. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు పాఠశాల విద్యలో గుర్తించదగిన అభివృద్ధి జరిగింది. సార్వత్రిక ఎలిమెంటరీ విద్య ఆశయానికి NPE - 1986 చూపించి దాని సాధనకు దేశమంతట వివిధ రకాల కార్యక్రమాలు అనగా వివిధ రాష్ట్రాలో OBB, APPEP, BEP, UPBEP, MS, LJP, DPEP, SSA ప్రవేశపెట్టబడినాయి. UEE సాధన ఇంకా పాఠశాల ఉపాధ్యాయులకు సవాలు విసురుతునే ఉంది. SSA విద్యాహక్కు చట్టం తెలిపిన ప్రకారం మొత్తం మీద పాఠశాల నిర్వహణ బాధ్యత ఉపాధ్యాయుని పైననే ఉంది. విద్యా ప్రణాళిక సంబంధ బాధ్యతతోపాటు, SMC లో భాగంగా సమాజ సభ్యులతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని వారితో కలిసి పని చేయాలి. ఉపాధ్యాయులు అకడమిక్, వృత్తిపర ప్రమాణాలు విద్య ఆశయాల

నోట్స్

సాధన పాఠశాల విద్యలో ప్రముఖ అంశము. ఉపాధ్యాయుని నాణ్యత అనేక కారకాలపై అనగా ఉపాధ్యాయుల హోదా (status) వారికి లభించే వేతనం, పని పరిస్థితులు, వారి అకడమిక్, వృత్తి విద్య అర్హతలపై ఆధారపడి ఉంటుంది. ఉపాధ్యాయుని పాత్ర బహు విధమైనది. అతడో/ఆమె భోదనాభ్యసనకు సౌకర్యకర్త, కౌన్సిలర్, జ్ఞానసృష్టికర్త, పాఠశాల సమాజం మధ్య వారధి నాయకుడు. సామాజిక మార్పులో ఒక ఏజెంటు (NCERT) చొరవతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు దేశమంతట (PMOST, SOPT) శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుచేయబడినవి. (DIETs, BRCs, CRC) లద్వారా అభ్యాస కేంద్రిత బోధనా పద్ధతులపై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ తప్పనిసరి చేసింది. వారికి పాఠశాల ఆధారిత సహకారాన్ని అందిస్తుంది.

ఉపాధ్యాయుడు, సమాజం మధ్య పరస్పర సంబంధం నెలకొని ఉంటుంది. SMC ల ఏర్పాటు ద్వారా పాఠశాలలో సమాజ పాత్రను పెంపొందించాలని SSA, విద్యాహక్కు చట్టం నొక్కిచెప్పాయి. పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారీ అమలు SMCల బాధ్యత. ఉపాధ్యాయుడు తన వృత్తిపర వికాసం, పాఠశాల అభివృద్ధికి, సమాజానికి దగ్గరగా సమన్వయం చేస్తూ పనిచేయాలి.

## 6.9 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 1**

1 అసత్యం

2. సత్యం

3. అసత్యం

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 2**

1. అవును
2. కాదు
3. అవును
4. అవును
5. కాదు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 3**

మీ ఉపాధ్యాయుల పాత్ర బహు విధమైనది. ఉపాధ్యాయులు, తరగతిగది నిర్వాహకులు, బోధకులు, నాయకులు, సాంఘీక మార్పు ఏజెంట్‌లు, కౌన్సిలర్‌లు, జ్ఞాన ఉత్పత్తి దారులు మీ సమాధానాలు ఈ యూనిట్‌తో ఇవ్వబడిన వాటితో పాటు, ఇంకా అదనంగా ఉండవచ్చు. వాటిని కూడ రాయండి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 4**

1. ఎ) బేసిక్ విద్య/బున్యాదిశిక్ష

   బి) డి.పి.ఇ.పి.

   సి) అంచెలనామూనా

2. మీ సమాధానం ఈ అంశాలతో కూడుకొని ఉంటుంది. అంటే జ్ఞానాన్ని నవీనికరించడానికి, శిక్షణ పొందని ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చుట, నూతనాభ్యసన కేంద్రిత బోధనకు సహకారం అందించుట 'వేలిగేదీపం మరొకదీపాన్ని వెలిగిస్తుంది' అను అభ్యసన స్పూర్తిని సజీవంగా ఉంచుట

## 6.10 సంప్రదింపు గ్రంథాలు


1. Rao Vasanta Srinivas 2009, Lack of Community participation in the Sarva Shiksha Abhiyan: A Case Study. Economic & Political Weekly, Vol XLIV No. Retrieved from http://uohyd.academia.edu/SVasanta/Papers/252054/Lack_of_Community_Participation_in_Sarva_Shiksha_Abhiyan_A_Case_Study
2. Sarva Shiksha Abhiyan, Framework of Implementation (Revised 09-06-2011). Retrieved (30.09.11) from http://ssa.nic.in/page_portletlinks?foldername=ssa-framework
3. Sarva Shiksha Abhiyan, Framework of Implementation (16-12-2010). Retrieved (30.09.11) from http://www.cips.org.in/public-sector-systemsgovernment-innovations/documents/articles/draft_ssa_framework.pdf
4. National Curriculum Framework for Teacher Education (2009). Retrieved (30.09.11) http://www.ncte-india.org/publicnotice/NCFTE_2010.pdf
5. Overview of Community Mobilization in Sarva Shiksha Abhiyan Retrieved from Error! Hyperlink reference not valid.
6. DEP-SSA, IGNOU (2007): Community Mobilization: An Aspect of Quality Improvement under SSA.
7. Saraf,S.N.(1998), Teacher Preparation, NCTE, New Delhi.
8. Arora,G.L. (2002),Teacher and their Teaching-Need for New Perspectives. Ravi Books. New Delhi


## 6.11 అభ్యసన కృత్యాలు

1. విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుని పాత్రను వివరించండి.
2. సమాజ వికాసంలో మంచి ఉపాధ్యాయుని నాయకత్వాన్ని నిర్వచించండి.